ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.16.11.2024 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2020 బోడో శాంతి ఒప్పందం బోడో సమాజానికి ఎంతో మేలు చేసిందని , మరెన్నో శాంతి ఒప్పందాలకు దారులు తెరిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. జార్ఖండ్ శాసనసభ రెండవ, మలి విడత ఎన్నికలలో ఎన్‌డిఏ, ఇండి కూటముల నేతలు ప్రజల మద్దతును కూడగట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.
3. నైజీరియా, బ్రెజిల్, గయానా దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బయలుదేరి వెళ్లనున్నారు.
4. జోహన్నెస్‌బర్గ్ వాండరర్స్ స్టేడియంలో గత రాత్రి జరిగిన నాలుగో , చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్ 135 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను కైవసం చేసుకుంది.

**REV PM BODOLAND MOHOTSAV**

2020 బోడో శాంతి ఒప్పందం బోడో సమాజానికి ఎంతో మేలు చేసిందని , మరెన్నో శాంతి ఒప్పందాలకు దారులు తెరిచిందని ప్రధా నమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న సాయంత్రం కొత్త ఢిల్లీలో జరిగిన తొలి బోడోలాండ్ మహోత్సవ్‌లో నరేంద్రమోదీ ప్రసంగిస్తూ... శాంతి ఒప్పందాల కారణంగా ఒక్క అస్సాంలోనే 10 వేల మందికి పైగా యువకులు ఆయుధాలు , హింసను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో కి వచ్చారని అన్నా రు. శాంతి ఒప్పందం తర్వాత అస్సాంలోని బోడోలాండ్ అభివృద్ధిలో కొత్త శకాన్ని చూస్తోందని అన్నారు. దాదాపు 50 ఏళ్లుగా హింస, రక్తపాతాన్ని చవిచూసిన బోడోలాండ్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి తాను సంతృప్తి చెందానని ప్రధాన మంత్రి అన్నారు. బోడోలాండ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 1,500 కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చిందని వెల్లడించారు. అస్సాం ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని కూడా ఇచ్చిందని నరేంద్రమోదీ అన్నారు. బోడోలాండ్‌లో విద్య , ఆరోగ్యం, సంస్కృతికి సంబంధించిన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి 700 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చే శామని నరేంద్రమోదీ వివరించారు .

నక్సలిజం బాటలో పయనిస్తున్న ప్రజలు బోడోలను చూసి కొంత నేర్చుకోవాలని ప్రధానమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్ అధిపతి ప్రమోద్ బోరో, ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ దీపెన్ బోడో, తదితరులు పాల్గొన్నారు.

NSD

## REV PM-THREE-NATION VISIT

నైజీరియా, బ్రెజిల్, గయానా దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బయలుదేరి వెళ్లనున్నారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు నరేంద్రమోదీ నైజీరియాకు వెళ్తున్నారు. గత 17 ఏళ్లలో భారత ప్రధానమంత్రి ఒక్కరు నైజీరియాలో పర్యటించబోవడం ఇదే తొలిసారి. నైజీరియాలో తన రెండు రోజుల పర్యటన సందర్భంగా, రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడానికి , ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడానికి , మరిన్ని మార్గాలను చర్చించడానికి ప్రధానమంత్రి అగ్ర నాయకత్వంతో చర్చలు జరుపుతారు. నైజీరియాలోని భారతీయ సమాజంతో నరేంద్రమోదీ మాట్లాడతారు . 2007 నుండి పెరుగుతున్న ఆర్థిక , శక్తి, రక్షణ సహకారంతో భారతదేశం, నైజీరియాలు వ్యూహాత్మక భాగస్వాములుగా ఉన్నాయి. నైజీరియాలోని ముఖ్యమైన రంగాలలో 200 కంటే ఎక్కువ భారతీయ కంపెనీలు 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. రెండు దేశాలు బలమైన అభివృద్ధి సహకార భాగస్వామ్యాన్ని కూడా కలిగి వున్నాయి. కాగా, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా నిర్వహించే జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 18న బ్రెజిల్‌లోని రియో డి జెనీరో నగరానికి వెళ్తారు. ఈ సదస్సు సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వివిధ భౌగోళిక సమస్యలపై భారతదేశం వైఖరిని స్పష్టం చేస్తారు. మూడవ, చివరి దశ పర్యన లో, ప్రధానమంత్రి ఈనెల 19 నుండి 21 వరకు గయానాలో అధికారిక పర్యటనను చేపట్టనున్నారు. 1968 తర్వాత భారత ప్రధానమంత్రి ఒకరు గయానా పర్యటన కు వెళ్లబోవడం ఇదే తొలిసారి. గత సంవత్సరం , మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన 17వ ప్రవాసీ భారతీయ దివస్‌లో గయానా అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పర్యటనలో, నరేంద్రమోదీ అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీతో చర్చలు జరుపుతారు.

NSD

**KISHAN REDDY:**

అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్ మంథన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్ప కళా వేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ జరుగుతుందని నిన్న విలేకరుల సమావేశంలో మంత్రి చెప్పారు. కవులు, కళాకారులు, విదేశీ అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 21న స్టాల్స్ ను , సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభిస్తారని, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ లోక్ మంథన్ ను ప్రారంభిస్తారని కిషన్ రెడ్డి చెప్పారు.

DESK

## EVE. JHARKHAND - CAMPAIGNING

జార్ఖండ్ శాసనసభ 2వ, మలి విడత ఎన్నికలలో ఎన్‌డిఎ, ఇండి కూటముల నేతలు ప్రజల మద్దతును కూడగట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ధన్‌బాద్‌లోని తుండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో బీజేపీ సీనియర్ నాయకుడు , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... అవినీతి హేమంత్ సోరెన్ ప్రభుత్వం జార్ఖండ్ ప్రతిష్టను దిగజార్చిందని ఆరోపించారు. బొకారోలోని బెర్మోలో ఎన్నికల సభలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి ప్రసంగిస్తూ... జార్ఖండ్‌లోని పేద , గిరిజన ప్రజల ప్రయోజనాలను రాజ్యాంగం మాత్రమే కాపాడగలగుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ఇండి కూటమికి అనుకూలంగా ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఆర్జేడీ సీనియర్ నేత, తేజస్వీ ప్రసాద్ యాదవ్ దేవఘర్ లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. మతం , కులం పేరుతో బిజెపి పార్టీ సమాజాన్ని విభజిస్తోందని ఆరోపించారు. బిజెపి సీనియర్ నాయకులు శివరాజ్ సింగ్ చౌహాన్ , హిమంత బిస్వా శర్మ , చంపై సోరెన్ కూడా దుమ్కా , పాకుర్, జామాలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించగా, AJSU, వామపక్ష పార్టీల నాయకులు కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎన్నికల ర్యాలీలు , రోడ్ షోలు నిర్వహించి ప్రసంగించారు. రెండో, చివరి దశ పోలింగ్ ఈ నెల 20న జరుగుతుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 23న జరుగుతుంది.

NSD

## EVE. MAHARASHTRA - CAMPAIGNING

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నిన్న థానేలో జరిగిన బహిరంగ సభలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. బీజేపీ రక్షణ రంగానికి సాధికారత కల్పించిందని , దేశ అంతర్గత భద్రతను పెంచిందని , ఉగ్రవాదంపై సమర్థవంతంగా పోరాడిందని అన్నారు. ఉమ్‌ఖేడ్‌లో జరిగిన ర్యాలీలో సీనియర్ బిజెపి

నాయకుడు, కేంద్ర మంత్రి అమిత్ షా , హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని విమర్శించారు. మరోవైపు, సాంగ్లీలో జరిగిన ర్యాలీలో ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్ పవార్ మాట్లాడుతూ , బిజెపి రాజ్యాంగాన్ని మార్చాలని యోచిస్తోందని, దానిని వ్యతిరేకించడానికే, భావసారూప్యత గల పార్టీలు మహా వికాస్ ఘాడి చత్రం కిందకు వచ్చాయని పేర్కొన్నారు.

NSD

## MUMBAI-HOME POSTAL VOTING

మహారాష్ట్రలో, వచ్చే వారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ముంబై నగరం లో ఇప్పటి వరకు 1,922 మంది సీనియర్ సిటిజన్లు, 187 మంది దివ్యాం గ ఓటర్లతో సహా మొత్తం 2,109 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ఇంటి వద్ద నుంచి, పోస్టల్ ద్వారా వినియోగించుకున్నారు. 85 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు, ఇంటింటికి పోస్టల్ ఓటింగ్ ఈ నెల 13న ప్రారంభమైంది. ముంబై నగరంలోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో 85 ఏళ్లు పైబడిన 2,139 మంది సీనియర్ సిటిజన్లు , 217 మంది దివ్యాంగ ఓటర్లు ఈ సేవ ను ఉపయోగించుకున్నారు. ఇంటింటికి పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ ఈరోజుతో ముగుస్తుంది.

NSD

## MORN. T20 CRICKET

క్రికెట్‌లో, జోహన్నెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో గత రాత్రి జరిగిన నాలుగో , చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్ 135 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 3-1తో గెలుచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ 47 బంతుల్లో 120 పరుగులు చేయగా , ఓపెనర్ సంజు శాంసన్ 56 బంతుల్లో 105 పరుగులు చేశా రు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే ఆలౌటైంది. భారత్ బౌలింగ్‌లో అర్ష్ దీప్ సింగ్ 3 వికెట్లు పడగొట్టగా , వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీశారు. దక్షిణాఫ్రికా జట్టులో ట్రిస్టన్ స్టబ్స్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా తిలక్ వర్మ ఎంపికయ్యారు.

NSD

## IITF-SOCIAL JUSTICE MINISTRY

కొత్త ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన (IITF)లో తమ మంత్రిత్వ శాఖ పెవిలియన్‌ను కేంద్ర సామాజిక న్యాయం , సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ నిన్న

ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ , 100 మందికి పైగా నిరుపేద కళాకారులు , ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఆర్థిక అభ్యున్నతిని ప్రోత్సహించేం దుకు తమ పనితనాన్ని ప్రదర్శించేం దుకు తమ మంత్రిత్వ శాఖ వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు . ఈ స్టాల్స్ లో చేనేత , హస్తకళలు, ఇతర వస్తువులతో సహా అన్ని ఉత్పత్తులు "మన దేశంలో తయారు చేయబడ్డాయని మంత్రి నొక్కిచెప్పారు

NSD

**SWATI MP-I 16.11.2024**

**REV PM BODOLAND MOHOTSAV**

Prime Minister Narendra Modi said that the **2020 Bodo Peace Accord** had not just benefited the Bodo community, but also opened avenues for many more peace accords. Addressing first Bodoland Mohotsav in New Delhi last evening, Mr Modi said, due to peace accords, more than 10 thousand youths have given up arms and violence in Assam alone and they have joined the mainstream. **He said, Bodoland in Assam has witnessed a new wave of development after the peace agreement. The Prime Minister said, he feels satisfied after seeing impact of growth in Bodoland, which saw violence and bloodshed nearly 50 years.** He said, the Central Government has given a special package of 1,500 crore rupees for the development of Bodoland. Mr Modi said, Assam government has also given a special development package. More than 700 crore rupees has been spent to develop infrastructure related to education, health and culture in Bodoland. He asked people who are on the path of Naxalism to learn something from Bodo people. Mr Modi lauded the Bodos for creating a new history after years of struggle and mediation efforts. Emphasizing the importance of skill development and availability of opportunities for the youth and women for the development, Mr Modi spoke about SEED Mission which is Skilling, Entrepreneurship, Employment and Development. He expressed confidence that the Bodo youth are getting huge benefit from this. Prime Minister Modi said that the NDA government is committed to ensuring progress and prosperity for the vibrant Bodo community. He remarked that the entire North East, including Assam, is the Ashtalakshmi of India and the dawn of development would rise from Eastern India to give new energy to the resolve of a developed India. He said, the government is constantly making efforts for permanent peace in the North East by trying to find amicable solutions to the border disputes between the states of the North East.

Governor of Assam Lakshman Prasad Acharya, Chief of Bodoland Territorial Region Pramod Boro, President of All Bodo Students Union Deepen Bodo, President of Bodo Sahitya Sabha Dr Surath Narzary were present on the occasion among others. Chief Minister of Assam Himanta Biswa Sarma virtually joined the event.

**The two-day Mohotsov is also about celebrating the remarkable journey of recovery and resilience ever since the signing of the Bodo Peace**

**Accord in 2020 under the dynamic leadership of Prime Minister Shri Narendra Modi. This peace agreement not only resolved decades of conflict, violence, and loss of life in Bodoland but also served as a catalyst for other peace settlements**.
**CB/ANUPAM MISHRA/0557 HRS**

**SWATI MP-I 16.11.2024**

**REV PM-THREE-NATION VISIT**

Prime Minister Narendra Modi will embark on **a six-day visit to Nigeria, Brazil and Guyana** today. **In the first leg of his three-nation visit, Prime Minister Modi will travel to Nigeria at the invitation of Nigerian President, Bola Ahmed Tinubu.** This will be the first visit by a Prime Minister of India to Nigeria in 17 years. **During his two-day stay in Nigeria**, the Prime Minister will hold talks with top leadership to review the strategic partnership between the two countries and discuss further avenues to enhance the bilateral relationship. He will also address a gathering of Indian community in Nigeria. India and Nigeria have been strategic partners since 2007 with growing economic, energy and defence collaboration. More than 200 Indian companies have invested over 27 billion dollars in important sectors in Nigeria. The two countries also share a strong development cooperation partnership.

From Nigeria, Prime Minister Modi will travel to Brazilian city of Rio De Janeiro on 18th of this month to attend the G20 Summit hosted by President Luiz Inácio Lula da Silva. India is part of the G20 Troika along with Brazil and South Africa and has been actively contributing to the ongoing G20 Summit discussions. During the summit, Prime Minister Modi will present India's positions on various global issues and build on the outcomes of the G20 New Delhi Leaders' Declaration, as well as the Voice of the Global South Summits, both hosted by India in the past two years. Mr Modi is also expected to meet several leaders on the sidelines of the G20 Summit.

On the third and final leg, Prime Minister Modi will undertake a state visit to Guyana from 19th to 21st of November. This visit to Guyana will be a first by an Indian Prime Minister since 1968. Last year, President of Guyana, Dr. Mohamed Irfaan Ali, visited India as the Chief Guest at the 17th Pravasi Bharatiya Divas at Indore in Madhya Pradesh. He was also awarded the Pravasi Bharatiya Samman. During his visit, Prime Minister Modi will hold discussions with President Ali, meet other senior leaders of Guyana, address the Parliament of Guyana and address a gathering of the Indian diaspora. In Guyana's Georgetown, the Prime Minister will also participate in the Second CARICOM-India Summit and hold meetings with leaders of CARICOM member countries to further enhance India's long-standing friendship with the region. The Caribbean Community (CARICOM) is an intergovernmental organization of 15 member states in the Caribbean region having the primary objective to promote economic integration and cooperation among the members.

<><><> **CB/SUPARNA/0515 HRS**

**PKM :: MADHVI EP-I 15.11.2024**

**EVE. JHARKHAND - CAMPAIGNING**

In Jharkhand, allegations and counter allegations between leaders of NDA and I.N.D.I.A. bloc have been intensified to garner support of the people. Addressing election rally at Tundi in Dhanbad Senior BJP leader Rajnath Singh alleged corrupt Hemant Soren government has tarnished the image of Jharkhand. Criticising BJP, Senior Congress leader Rahul Gandhi said only constitution can save the interest of poor and tribal people of the Jharkhand. Addressing election meeting at Bermo in Bokaro, Mr Gandhi exhorted people to vote in favour of India alliance to further speed up development of the state. Senior RJD leader, Tejaswi Prasad Yadav while addressing rally at Deoghar alleged BJP for dividing society in the name of religion and caste. Senior BJP leaders Shivraj Singh Chouhan, Himanta Biswa Sarma and Champai Soren also addressed election rally at Dumka, Pakur and Jama. Leaders of AJSU and left parties also addressed poll rallies and holding road shows in different parts of the state. The second and final phase of polling will be on 20th of this month, while counting will take place on the 23rd of November.

**K K LAL/ RANCHI/MAIL/1856 HRS**

**EVE. MAHARASHTRA - CAMPAIGNING**

In the wake of the Maharashtra assembly elections, campaigns of key leaders from all major political parties are ongoing throughout the state. BJP President JP Nadda said in a public meeting held in Thane today that BJP has empowered the defence sector, increased the internal security of the country and effectively fought terrorism. At a rally in Umrkhed, Senior BJP leader and Union Minister Amit Shah criticized Congress, claiming the party failed to fulfill promises made in Himachal Pradesh, Karnataka, and Telangana. On the other hand, speaking at a rally in Sangli, NCP(SP) Chief Sharad Pawar today claimed that the BJP wants to change the constitution and like-minded parties have come together under the MVA umbrella to oppose this.

**SWATI MP-I 16.11.2024**

**MUMBAI-HOME POSTAL VOTING**

In Maharashtra, a total of 2,109 voters, including 1,922 senior citizens and 187 divyang voters, have already cast their votes through home postal voting in the Mumbai city district so far for the assembly elections next week. This facility, introduced for senior citizens above 85 years of age and divyang voters who are unable to visit polling stations, was made available for the Maharashtra State Assembly Election. Home postal voting began on 13th of this month. In the ten assembly constituencies of Mumbai city, 2,139 senior citizens above 85 years and 217 divyang voters are eligible for this service. The home postal voting process will end today.

<><><>**CB/C PRARTHNA/MADHURI/MUMBAI/MAIL/0444 HRS**

**SWATI MP-II 16.11.2024**

**MORN. T20 CRICKET**

In Cricket, India thrashed South Africa by a staggering 135 runs in the fourth and final T20 International at the Wanderers Stadium in Johannesburg last night. With the win, India have clinched the four-match series 3-1. Opting to bat first, India posted a huge total of 283 for the loss of one wicket in stipulated 20 overs. Tilak Verma scored a dazzling 120 off 47 balls while opener Sanju Samson contributed a blistering 105 off 56 balls. The left-right combo forged an unbeaten 210 runs partnership, the highest for any wicket in India's T20 International history. India's onslaught included a record-breaking 23 sixes, the most ever in a T20 International between two Full Member sides. In response, South Africa were bundled out for a mere 148 in 18.2 overs. Arshdeep Singh spearheaded India's bowling attack with figures of 3 wickets, while Varun Chakravarthy and Axar Patel chipped in with two wickets each. Tristan Stubbs, with 43 runs was the top scorer for the hosts. Tilak Verma was adjudged player of the match.

<><><>**VISHNU/CB/NET/0453 HRS**

**SWATI MP-I 16.11.2024**

**IITF-SOCIAL JUSTICE MINISTRY**

Union Minister for Social Justice and Empowerment, Dr. Virendra Kumar inaugurated the Ministry's Pavilion at the ongoing India International Trade Fair (IITF) at Bharat Mandapam in New Delhi yesterday. Speaking at the event, Dr. Kumar said, the Ministry is providing a platform for over 100 underprivileged artisans and entrepreneurs to showcase their work at the fair, with the aim to promote their economic upliftment. The Minister emphasized that all the products on display at the stalls, including handloom, handicrafts, and other items, are "Made in India," taking forward Prime Minister Narendra Modi’s call of Vocal for Local." Additionally, the Department for Empowerment of Persons with Disabilities (DEPwD) has set up 35 stalls to showcase innovative assistive technologies and handicrafts created by Divyangjan artisans.

<><><> **CB/AKSHIT/0406 HRS**